క్లుప్తంగా

వీరాంజనేయస్వామికి లక్ష తమలపాకులతో అర్చన



మేడూరు(గంపలగూడెం): మేడూరు వీరాంజనేయస్వామికి ఆలయంలో హరేరామనామ సప్తాహ మహోత్సవాలు ఆరో రోజు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కోమండూరి రామచంద్రాచార్యులు, అర్చకబృందం విష్ణ్వేశ్వర పూజ, మాన్యసూక్త అభిషేకం నిర్వహించారు. లక్ష తమలపాకులతో వీరాంజనేయస్వామికి విశేష అర్చన జరిపారు. ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల రామకృష్ణ, మేనేజర్ జన్ను వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు.

'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేయాలి

ముసునూరు: 'ఆడుదాం ఆంధ్రా'ను మండలంలో విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, క్రీడాకారులంతా హాజరుకావాలని ఎంపీడీఓ జి.రాణి కోరారు. మండలంలోని ముసునూరు, చెక్కపల్లి, రమణక్కపేట, గుళ్ళపూడి, వేల్పుచర్ల హైస్కూళ్లలోని క్రీడా ప్రాంగణాల్లో కేటాయించిన గ్రామాల క్రీడాకారులకు ఆటల పోటీలు మంగళవారం ఉదయం నుంచే ప్రారంభిస్తామని తెలిపారు.

ఆర్థిక సాయం



తిరువూరు: పేద కుటుంబానికి ఒక సచివాలయ ఉద్యోగి తనవంతు సాయాన్ని అందించారు. తిరువూరు మండలం లక్ష్మీపురం వద్ద టీస్టాల్ నడుపుకుని జీవనం సాగించే రాము ఇటీవల అనారోగ్యానికి గురై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు నరేష్, సల్మాన్‌ల ద్వారా ఆ కుటుంబ ఇబ్బందులను తెలుసుకున్న తిరువూరు పట్టణ పదో సచివాలయ ఉద్యోగి గుగులోతు రాజా క్రిస్మస్ సందర్భంగా ఆ కుటుంబానికి రూ.2వేలు, నెలరోజులకు సరిపడా బియ్యం అందజేశారు.

క్రీడా సంబరాలకు ఏర్పాట్లు పూర్తి

ఆగిరిపల్లి: రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నుంచి నిర్వహించే 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా సంబరాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీఓ శంకరరావు తెలిపారు. ఈ నెల 26 నుంచి జనవరి 9వ తేదీ వరకు సచివాలయ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తారు. జనవరి 10 నుంచి 23వ తేదీ వరకు మండల స్థాయిలో పోటీలు ఉంటాయి. క్రీడా పోటీల నిర్వహణకు మండలంలోని పలు హైస్కూళ్లలో క్రీడా ప్రాంగణాలు సిద్ధం చేశారు.

నేటి నుంచి 'ఆడుదాం ఆంధ్రా'

జి.కొండూరు: మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం నుంచి 2024 జనవరి నాల్గో తేదీ వరకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ అనూరాధ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయ స్థాయిలో జరుగుతున్న ఈ క్రీడా పోటీలకు పేర్లు నమోదు చేసుకున్న క్రీడాకారులు తప్పక హాజరుకావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భవానీపురం(విజయవాడపశ్చిమ): గొల్లపూడి సెక్షన్ పరిధిలోని 11 కేవీ బైపాస్ రోడ్ ఫీడర్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా కొన్ని ప్రాంతాల్లో రెండు గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ బీవీ సుధాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఎనిమిది నుంచి 10 గంటల వరకు జైన్ కాలనీ ఏరియా, ఏసీబీ కార్యాలయం ఏరియా, బైపాస్ రోడ్ ఏరియా, అట్కిన్‌సన్ స్కూల్ రోడ్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ పండగను జిల్లాలో సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆయా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందూ, ముస్లింలు కూడా క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.



ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్మస్ కేక్ కట్‌చేస్తున్న లిడ్‌క్యాప్ చైర్మన్ రాజశేఖర్, ఎంపీపీ జోత్స్న

నూజివీడు: పట్టణంలోని ఆర్సీఎం, నెహ్రూపేట సీఎస్ఐ సెయింట్ స్టీఫెన్ చర్చి, సమతా నగర్‌లోని సీఎస్ఐ టౌన్ చర్చి, నెహ్రూ పేటలోని ఆర్సీఎం చర్చి, కొత్తపేట ఎల్ఈఎఫ్ చర్చి, ఎస్డీఏ చర్చి, అజరయ్యపేటలోని సీఎస్ఐ చర్చి, రాజీవ్ సర్కిల్‌లోని మేరీమాత చర్చిల్లో ఆదివారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. చర్చిల్లో కేక్‌లు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల ఫాదర్‌లు క్రీస్తు బోధనలను వినిపించారు. నూజివీడులోని సువార్త క్రైస్తవ సంఘం, త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. విజడమ్ స్కూల్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జ్ఞానుల అమృత ప్రవచనం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. అనంతరం ఏసుక్రీస్తు ప్రతిమను పట్టణంలో ఊరేగించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు, త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి కమిటీ నిర్వాహకులు, సువార్త క్రైస్తవ సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.

తిరువూరులో..

తిరువూరు: తిరువూరు ఆర్సీఎం చర్చిలో దివ్యబలి పూజ, దివ్య సత్ప్రసాద స్వీకరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని సీఎస్ఐ చర్చి, ఆర్సీఎం, తెలుగు బాప్టిస్టు, కల్వరి, బిలీవర్స్, క్రీస్తు సంఘం తదితర చర్చిలలో జరిగిన క్రిస్మస్ ప్రార్థనల్లో అధికసంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని మునుకుళ్ళ, ముష్టికుంట్ల, అక్కపాలెం, వామకుంట్ల, వావిలాల, ఎర్రమాడు, పెద్దవరం, కొమ్మిరెడ్డిపల్లి, రోలుపడి, చిట్టేల, చింతలపాడు, గానుగపాడు, లక్ష్మీపురం, మల్లేల, కాకర్ల, కోకిలంపాడు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు జరిగాయి.



తిరువూరులో క్రిస్మస్ సందేశం ఇస్తున్న ఫాదర్

మైలవరంలో..

మైలవరం: క్రీస్తు బోధనలు అనుసరణీయమని పాస్టర్ మణిబాబు తెలిపారు. మైలవరంలో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ మాట్లాడుతూ సామాజిక విలువలు, చైతన్యవంతం కావాలంటే క్రీస్తు బోధించిన శాంతి, సహనం, ఔదార్యం సర్వదా ఆచరణీయమన్నారు.

అన్నదానం

ఇబ్రహీంపట్నం: ప్రేమ్‌నికేతన్ దివ్యాంగుల సేవా సంస్థలో గుడ్ సమరిటన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు చిట్టేలు కోటేశ్వరరావు, హరీస్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేశారు. ఫెర్రీ లాంచీ రేవు సమీపంలో గుడారాల్లో ఉంటున్న పేదలకు ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేశారు. శ్రీనివాసరావు, ఉమాతేజస్వి, వెంకాయమ్మ, విజయలక్ష్మీ, సాంబశివరావు పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో..

ఆగిరిపల్లి: మండలంలోని కనసానపల్లి పరిశుద్ధ పౌల్ సీఎస్ఐ చర్చిలో పాస్టర్లు కె.ఐజాక్ జాన్, సీహెచ్ శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఆగిరిపల్లి బెరాక ప్రార్థన మందిరంలో రెవ. కె.దైవ నిరీక్షణ కుమార్ మాట్లాడుతూ ప్రేమతత్వమే క్రీస్తు మార్గమన్నారు. ఈదర ఆర్సీఎం చర్చిలో విచారణ గురువులు దివ్య పూజ బలి నిర్వహించారు.

క్రిస్మస్ కేక్‌ల పంపిణీ అభినందనీయం

ముసునూరు: క్రైస్తవ సంఘాలకు క్రిస్మస్ కేక్‌లు పంపిణీ చేయడం అభినందనీయమని ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ వరికూటి ప్రతాప్ అన్నారు. మండలంలోని రమణక్కపేటకు చెందిన వ్యాపారి, వైఎస్సార్ సీపీ యువ నాయుడు చేబత్తిన సంతోష్ తన సొంత ఖర్చుతో రమణక్కపేట, శివారు గ్రామాల్లోని 40 చర్చిలకు క్రిస్మస్ కేక్‌లు పంపిణీ చేశారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: మండలంలోని కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. లిడ్‌క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ దంపతులు, క్రిస్టియన్ ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శేఖర్, ఎంపీపీ పాలడుగు జోత్స్న, షాబూఖారీ మసీదు మతగురువు మహ్మద్ ఆల్తాఫ్‌రజా పాల్గొని ప్రసంగించారు. పాస్టర్ మోగులూరి ఎలీషా దైవ సందేశం ఇచ్చారు. ఇబ్రహీంపట్నం, గుంటుపల్లి, కొండపల్లి ఆర్సీఎం, సీఎస్ఐ చర్చిల్లో ఫాదర్లు అనిల్‌కుమార్, తులిమెల్లి అంథోనీ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



జి.కొండూరులో దుప్పట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు జక్రధరరావు

చాట్రాయి: క్రిస్మస్‌ను మండలంలోని గ్రామాల్లో సోమవారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చాట్రాయి, చనుబండ, కోటపాడు ఆర్సీఎం చర్చిల్లో ఆదివారం అర్ధరాత్రి నుంచి ఆయా చర్చిల ఫాదర్లు, పాస్టర్లు ఏసుక్రీస్తు పుట్టిన సందేశాన్ని వివరించారు. కాగా చనుబండ, సూరంపాలెం, నరసింహారావుపాలెం, పోలవరం సీఎస్ఐ, చనుబండ పెంతికోస్తు చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించి కేక్‌లు కట్ చేశారు.

జి.కొండూరులో..

జి.కొండూరు: క్రీస్తు మార్గాన్ని ప్రతిఒక్కరూ అనుసరించాలని ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ అన్నారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని స్థానిక సీఎస్ఐ చర్చిలో సోమవారం నిర్వహించిన వేడుకల్లో జెడ్పీటీసీ సభ్యుడు మందా జక్రధరరావుతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జెడ్పీటీసీ సభ్యుడు వితరణగా అందించిన దుప్పట్లను వృద్ధులు, వితంతువులకు పంపిణీ చేశారు.

గంపలగూడెంలో..

గంపలగూడెం: క్రిస్మస్ సందర్భంగా గంపలగూడెం, తోటమూల, మేడూరు, అమ్మిరెడ్డిగూడెం, పెనుగొలను, ఊటుకూరు తదతర గ్రామాల్లో చర్చిల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో విశ్వాసకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తోటమూల ఆర్సీఎం చర్చిలో రెవ.ఫాదర్స్ ప్రవీణ్, లాజర్, జయరాజు ఆధ్వర్యంలో దివ్యబలి నిర్వహించారు.

ముసునూరులో..

ముసునూరు: మండలంలోని రమణక్కపేట, ముసునూరు ఆర్సీఎం విచారణల పరిధిలోని లోపూడి, వలసపల్లి, వేల్పుచర్ల, కాట్రేనిపాడు, చెక్కపల్లి, ముసునూరు, చింతలవల్లి, చెక్కపల్లి, గోపవరం, వేల్పుచర్ల ఆర్సీఎం, సీఎస్ఐ, రక్షణ సైన్యం చర్చిలలో వేడుకలను నిర్వహించారు. లోపూడిలోని చర్చిలో జెడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ వరికూటి ప్రతాప్ కేక్ కటింగ్ చేసి మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



నూజివీడులో ఏసుక్రీస్తు ప్రతిమను ఊరేగిస్తున్న త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి కమిటీ నిర్వాహకులు



ఇబ్రహీంపట్నంలోని దివ్యాంగుల సేవా సంస్థలో అన్నదానం



గంపలగూడెం మండలం తోటమూల ఆర్సీఎం చర్చిలో కేక్ కట్‌చేస్తున్న ఫాదర్ ప్రవీణ్



నూజివీడు మండలం యనమదలలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఫాదర్లు



ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



ఆగిరిపల్లి మండలం కనసానపల్లి సీఎస్ఐ చర్చిలో వేడుకలు



ముసునూరు మండలం లోపూడి చర్చిలో దివ్యపూజా బలి సమర్పిస్తున్న ఫాదర్ రాజశేఖర్

ముగిసిన స్వామినాథ స్వామి బ్రహ్మోత్సవాలు

నున్న(విజయవాడరూరల్): నున్న గ్రామం చినకంచిలో శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామీజీ ఆలయ ప్రాంగణంలోని స్వామినాథ స్వామి ఆలయంలో మూడు రోజులపాటు నిర్వహించిన ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. చినకంచి ట్రస్టీ మొక్కపాటి శర్మ సమక్షంలో గత మూడు రోజులుగా సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామినాథ స్వామి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. చివరి రోజున వేద పాఠశాల విద్యార్థులతో కలిసి ట్రస్టీ మొక్కపాటి శర్మ పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వేదపండితులు స్వామివారికి చక్రస్నానం చేసి వసంతోత్సవం నిర్వహించారు. అలాగే స్వామినాథ స్వామి ఆలయ నిర్మాణ దాతలు మాగంటి సత్యనారాయణ మూర్తి, మధురావు తదితరులు వేద పాఠశాల విద్యార్థులను సన్మానించారు.



చినకంచిలో పూర్ణాహుతి నిర్వహిస్తున్న పండితులు

నేటి నుంచి భాగవత సప్తాహం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): పాతబస్తీలోని రథం సెంటర్‌లో ఉన్న ఉత్తరాది మఠం ప్రాంగణంలో మంగళవారం నుంచి భాగవత సప్తాహం నిర్వహించనున్నట్లు మఠం విచారణాధికారి వాసుదేవాచార్య పేర్కొన్నారు. శ్రీ సత్యాత్మ తీర్థ గురువులు ఆదేశానుసారం జనవరి ఒకటో తేదీ వరకూ ఈ సప్తాహం కొనసాగుతుందని తెలిపారు. రోజూ సాయంత్రం 6.30 గంటల నుంచి ప్రవచనం జరుగుతుందని పేర్కొన్నారు.

నున్న పాలకేంద్రంలో బోనస్ పంపిణీ

నున్న(విజయవాడరూరల్): నున్న పాలకేంద్రంలో పాలు పోసే రైతులకు సోమవారం బోనస్‌ను పంపిణీ చేశారు. 61 వేల లీటర్ల పాలు పోసిన 184 మంది రైతులకు 3,14,585 రూపాయలను పాలకేంద్రం ప్రెసిడెంట్ బొంతు శ్రీనివాసరెడ్డి అందజేశారు. రూపాయికి పది పైసలు చొప్పున బోనస్ పంపిణీ చేశామని పేర్కొన్నారు. బోనస్‌తో పాటు నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ కూడా అందజేశారు. కార్యక్రమంలో రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

సమ సేవా మందిర్ ప్రారంభం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): బందరురోడ్డులోని రామ్మోహన గ్రంథాలయంలో నూతనంగా నిర్మించిన అటల్ బిహారీ వాజ్‌పేయి సమ సేవా మందిర్(మినీ కాన్ఫరెన్స్ హాల్)ను సోమవారం జాయిన్ ఫర్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జేడీ లక్ష్మీనారాయణ ప్రారంభించారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. లక్ష్మీనారాయణ సుపరిపాలన దినోత్సవం గురించి వివరించారు. వాజ్‌పేయి గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. అనంతరం సిద్ధార్థ మహిళా కళాశాలలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యక్షుడు చింతలపూడి కోటేశ్వరరావు, కార్యదర్శి కేశవరావు, కార్యవర్గ సభ్యుడు సీహెచ్ నరేష్, కమిటీ సభ్యులు జాజి, పద్మజ, సీహెచ్ నరేష్, కోటా శ్రీకృష్ణ భగవాన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విష్ణు సహస్రనామ పారాయణం

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో సోమవారం ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యాన పారాయణం జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు గోదా రంగనాథ స్వామివార్లకు పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో పారాయణం చేశారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమాలను పారాయణ మండలి కన్వీనర్ మందలపర్తి సత్యశ్రీహరి పర్యవేక్షించారు.



విష్ణు సహస్రనామ పారాయణంలో పాల్గొన్న భక్తులు

దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ



తోలుకోడు గ్రామంలో ట్రై సైకిళ్ల పంపిణీలో పాల్గొన్న నాయకులు



ఇబ్రహీంపట్నంలో ట్రై సైకిల్ అందజేసిన కిరణ్‌రాజ్, వైఎస్సార్ సీపీ నాయకులు

ఇబ్రహీంపట్నం: ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సూచనల మేరకు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో విభిన్న ప్రతిభావంతులకు సోమవారం ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ విభిన్న ప్రతిభావంతుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బందెల కిరణ్‌రాజు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం ఇబ్రహీంపట్నం, జికొండూరు మండలం కవులూరు, మైలవరం మండలంలో తోలుకోడు, వెల్వడం గ్రామాల్లో ఎనిమిది మంది లబ్ధిదారులకు ట్రై సైకిళ్లు అందజేశారు.

మైలవరంలో..

మైలవరం: ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పిలుపు మేరకు తోలుకోడు గ్రామంలోని విభిన్న ప్రతిభావంతులకు మూడు చక్రాల సైకిళ్లు అందజేసినట్లు ప్రతిభావంతుల విభాగం ఏపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు బందెల కిరణ్‌రాజు సోమవారం తెలిపారు.

సర్పంచ్‌పై దాడి.. కేసు నమోదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): అంబాపురం సర్పంచ్‌పై కర్రతో దాడికి పాల్పడిన వ్యక్తిపై కొత్తపేట పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు అంబాపురం సర్పంచ్‌గా గండికోట సీతయ్య వ్యవహరిస్తున్నాడు. అదే గ్రామంలో కొంత మంది సోమవారం రాత్రి నాటకాన్ని ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు నాటకాన్ని నిలిపివేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. సోమవారం సాయంత్రం గ్రామంలో సీతయ్య స్థానికులతో మాట్లాడుతుండగా నాని, చద్రక్ అనే వారు అడ్డుకోగా, బెంజిమెన్ అనే వ్యక్తి సీతయ్యపై దాడి చేశాడు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

దాడి ఘటనపై ఫిర్యాదు

పాయకాపురం(విజయవాడరూరల్): మద్యం మైకంలో ఇద్దరు వ్యక్తులు తనతో గొడవపడి దాడి చేసినట్లు మంతి శివదుర్గ ప్రసాద్ అనే వ్యక్తి సోమవారం నున్న పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం మేరకు ఈ నెల 24న పైపులరోడ్డు అవతల అలేఖ్య బార్ వద్ద శివదుర్గ ప్రసాద్ మద్యం సేవిస్తుండగా పోతిరెడ్డి, విజయకుమార్‌లు గొడవ పడుతున్నారు. గొడవ ఎందుకు అని శివదుర్గప్రసాద్ వారిని వారించే ఇంటికి వెళ్తుండగా పోతిరెడ్డి, విజయకుమార్‌లు గొడవపడి ఇద్దరు కలిసి తనను దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

సెల్‌ఫోన్ దుకాణంలో చోరీ

కంకిపాడు: సెల్‌ఫోన్ దుకాణంలో జరిగిన చోరీ ఘటనపై స్థానిక పోలీసు స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. ఎస్ఐ కె.సుధాకర్ తెలిపిన వివరాల మేరకు.. కంకిపాడు పట్టణంలో చుండూరు మణికంఠ అనే వ్యక్తి ఎంటీఎం మొబైల్ దుకాణాన్ని నడుపుతున్నాడు. సోమవారం ఉదయం 11 గంటల సమయంలో దుకాణం తెరిచేందుకు వెళ్లి చూడగా, తాళం పగలకొట్టి ఉండటాన్ని గుర్తించి చోరీ జరిగిందని నిర్ధారించుకున్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. రూ.లక్ష విలువ చేసే 12 సెల్‌ఫోన్లు చోరీ అయినట్లు గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పెనమలూరు: పెనమలూరు సెంటర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు గాయాలు అవడంతో పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ రామారావు తెలిపిన వివరాల ప్రకారం.. పోరంకి మేదర్‌బజార్‌కు చెందిన ఇంటూరి మురళీకృష్ణ, అతని మిత్రుడు నాగబాబు ఆదివారం బైక్‌పై పెనమలూరు వెళ్తుండగా పెనమలూరు సెంటర్‌లో వెనుక నుంచి వచ్చిన లారీ వీరి బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న ఇద్దరూ కిందపడిపోవడంతో గాయాలయ్యాయి. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తిరువూరు డివిజన్
99510 20399 (తిరువూరు,
99122 20544 (నూజివీడు)
90102 23734 (మైలవరం)
Office mail : sakshiads@gmail.com

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్ / కార్పోరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడకు బదలాయించబడినవి. అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా 11.01.2024 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది, రిజర్వుధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

1) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): ఋణగ్రహీత: M/s. సన్ స్టార్ పాలిమర్స్, బ్లాక్ నెం.బి-05, ప్లాట్ నెం.73, సర్వే నెం.62, న్యూ ఆటో నగర్, కానూరు, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా-521212. సహ-ఋణగ్రహీత: శ్రీమతి చిలుకూరి శ్రీవల్లి, భర్త: సిహెచ్.వెంకటరమణారెడ్డి, హెచ్.నెం.12-69, వెలగలపల్లి ప్రగాడవరం, చింతలపూడి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534461. శ్రీ బి.మైఖేల్ రాజ్, 2-142, SDA కాలనీ, అజయ్యపేట, నూజివీడు, సిద్ధార్థనగర్, కృష్ణా-521201. హామీదారు: శ్రీ బి.మైఖేల్ రాజ్, 2-142, SDA కాలనీ, అజయ్యపేట, నూజివీడు, సిద్ధార్థనగర్, కృష్ణా-521201. శ్రీమతి చిలుకూరి శ్రీవల్లి, భర్త: సిహెచ్.వెంకటరమణారెడ్డి, ప్లాట్ నెం.8, బ్లాక్ నెం.42, ఫేజ్-IV, ఇందిరా ఆటోనగర్, గుంటూరు-522001. శ్రీమతి నెక్కంటి నాగమణి, డి.నెం.18-197-1, తుమ్మలవారి వీధి, సిద్ధార్థ ఫార్మసీ కాలేజీ దగ్గర, అమ్మవారితోట, నూజివీడు-521201. మరణించిన శ్రీ బొడ్డేటి మోహనరావు యొక్క ఎస్టేట్ (హామీదారు) తరఫున: బొడ్డేటి మెర్లిన్, 2-142, SDA కాలనీ, అజయ్యపేట, నూజివీడు, సిద్ధార్థనగర్, కృష్ణా-521201. శ్రీ బి.మైఖేల్ రాజ్, 2-142, SDA కాలనీ, అజయ్యపేట, నూజివీడు, సిద్ధార్థనగర్, కృష్ణా-521201. శ్రీ బొడ్డేటి మెల్విన్, 2-142, SDA కాలనీ, అజయ్యపేట, నూజివీడు, సిద్ధార్థనగర్, కృష్ణా-521201. శ్రీ బొడ్డేటి మెన్సి, 2-142, SDA కాలనీ, అజయ్యపేట, నూజివీడు, సిద్ధార్థనగర్, కృష్ణా-521201.
బకాయిసొమ్ము: 30-06-2022 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.4,63,82,076.55/- (అక్షరాల నాలుగు కోట్ల అరవైమూడు లక్షల ఎనభైరెండు వేల డెబ్బై ఆరు రూపాయలు మరియు యాభైఐదు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.
ఆస్తుల యొక్క వివరములు: 1) కృష్ణా జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రీ, నూజివీడు గ్రామము, ఆర్.యస్.నెం.756/1 నందు మొత్తం య॥ 5.20 సెం॥ విస్తీర్ణముగల స్థలములో శ్రీమతి నెక్కంటి నాగమణి పేరునగల 422.6 చ॥గ॥ లేదా 353.684 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులో డోర్ నెం.18-197-1 కలిగిన ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు: తూర్పు: మునిసిపల్ రోడ్డు; దక్షిణం: మునిసిపల్ రోడ్డు; పడమర: అలపర్తి సుబ్బారావుకు చెందిన ఆస్తి, ఉత్తరం: తుమ్మల వెంకయ్యకు చెందిన ఆస్తి.
రిజర్వుధర : రూ.38,17,000/- బయానా: రూ.3,81,700/- బిడ్ పెంపుదల: రూ.38,500/-

2) కృష్ణా జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రీ, నూజివీడు గ్రామము, నూజివీడు-మైలవరం రోడ్డు దగ్గర, SDA స్కూల్ ఏరియా, రెడ్డిపేట రోడ్డు, ఆర్.యస్.నెం.700 నందు లేటు శ్రీ బొడ్డేటి మోహనరావు పేరునగల 1800 చ॥గ॥ మొత్తం విస్తీర్ణములో 1103 చ॥గ॥ విస్తీర్ణము గల స్థలము మరియు అందులోని రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు: తూర్పు: యల్ల సీలయ్య యొక్క ఆస్తి; దక్షిణం: ముక్తేవి వెంకట చలపతిరావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి; పడమర: మైలవరం రోడ్డు మరియు సైడ్ కాలువ; ఉత్తరం: జాయింట్ రోడ్డు.
రిజర్వుధర : రూ.1,03,28,000/- బయానా: రూ.10,32,800/- బిడ్ పెంపుదల: రూ.1,03,500/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం మెయిల్ ఐడి: arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 21-12-2023
ప్రదేశము : విజయవాడ
సం/- అధీకృత అధికారి, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా